

స్పీకర్‌పై అభిమానంతో పీఎస్ఆర్ పేరుతో బతుకమ్మను పేర్చిన ఇబ్రహీంపేట్ సాయిలు యాదవ్



తాడ్వాయిలోని శబరిమాత ఆశ్రమం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

జిల్లాలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. గౌరమ్మలకు పూజలు చేశారు. ఊరంతా ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను తెచ్చి ఆడిపాడారు. అనంతరం ఊరేగింపుగా డప్పుచప్పుళ్ల మధ్య చెరువుల వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అక్కడే కుటుంబసభ్యులతో కలిసి సద్దులను ఆరగించారు. చెరువుల వద్ద గ్రామ పంచాయతీలు, వీడీసీల ఆధ్వర్యంలో విద్యుద్దీపాలు తదితర ఏర్పాట్లు చేశారు. పిట్లంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, లింగంపేట్ మండలం నల్లమడుగులో నిర్వహించిన సంబురాల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు.

-నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 22



తుక్కోజివాడిలో..



పిట్లంలో స్టాల్‌ను ప్రారంభిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



దోమకొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బీబీపేటలో..



రాజంపేట మండలం బస్వన్నపల్లిలో..



గజ్యానాయక్‌తండాలో..



ఎల్లారెడ్డిలోని కలాల్ గల్లీలో..



జంగంపల్లి దుర్గమ్మ గుడి వద్ద..